పరిషత్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జేసీ విద్యాధరి

8లో

ఆనందపురం ఎంపీడీవో కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ హాల్ పరిశీలన -జెడ్పీలో కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించి అధికారులకు సూచనలు

మున్సిపల్ తీర్పు.. కూటమి కేక!

సీఎం చంద్రబాబుకు పల్లా శ్రీనివాసరావు శుభాకాంక్షలు

గాజువాక,నవంబర్ 4,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సాగిన మున్సిపల్, కార్పొ రేషన్ పోరులో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించడంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం 8వ పేజీలో

నేడే విశాఖ జడ్పీ ఎన్నికల పోలింగ్

నాలుగు మండలాల్లో 203 పోలింగ్ కేంద్రాలు.. 1,62,407 మంది ఓటర్లు -4 జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు -ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ -అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి -అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు

విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త

జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. నవంబరు 5వ తేదీ గురువారం ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో పోలింగ్ జరగనుంది. ఈ నాలుగు మండలాల్లోని 4 జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుండగా, మొత్తం 203 పోలింగ్ స్టేషన్లలో 1,62,407 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. జెడ్పీటీసీ స్థానాలకు 13 మంది, ఎంపీటీసీ స్థానాలకు 117 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓటింగ్ ప్రక్రియలో జెడ్పీటీసీ అభ్యర్థులకు తెలుపు వైట్ కలర్, ఎంపీటీసీ అభ్యర్థులకు పింక్ కలర్ బ్యాలెట్ పత్రాలను వినియోగించనున్నారు.

1,233 మంది ఎన్నికల సిబ్బందితో విధుల నిర్వహణ

ఎన్నికల నిర్వహణ కోసం 244 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), 244 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు) సహా మొత్తం 1,233 మంది ఎన్నికల సిబ్బందినినియమించారు. పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపు కోసం 25 రూట్లను ఏర్పాటుచేశారు.నాలుగుమండలాల పరిధిలో 115 పోలింగ్ లొకేషన్లలో 203 పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేశారు.

సున్నితమైన కేంద్రాలపై ప్రత్యేక నిఘా

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా 102 సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయగా, మిగిలిన 101 సాధారణ పోలింగ్ కేంద్రాల్లోనూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొత్తం 115 పోలింగ్ లొకేషన్లలో వీడియోగ్రఫీ ద్వారా పోలింగ్ ప్రక్రియను చిత్రీకరించనున్నారు. పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతానికి సంబంధించిన వివరాలను సేకరించి నివేదించేలా చర్యలు చేపట్టారు.

బ్యాలెట్ బాక్సుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు

పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత మధ్య నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నారు. భీమునిపట్నం, పద్మనాభం మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను భీమునిపట్నంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచనున్నారు. ఆనందపురం 8వ పేజీలో

కూటమికి నీరా 'జనం'

జీవీఎంసీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన విశాఖ వాసులు గెలుపు బాధ్యతను భుజానికెత్తుకున్న ఎంపీ భరత్

విశాఖపట్నం -ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించింది. మొత్తం 120 వార్డుల్లో కూటమి పార్టీలైన తెలుగుదేశం పార్టీకి 64, జనసేనకు 26, బీజేపీకి 8 దక్కాయి. కాగా వైఎస్సార్సీపీ కేవలం 13 స్థానాలకే పరిమితమైంది. స్వతంత్రులు ఎనిమిది చోట్ల గెలుపొందగా.. సిపిఎం అభ్యర్థి ఒకచోట విజయం సాధించారు. కూటమి తరపున టీడీపీ మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణికి దాదాపు రెండు లక్షల 50 వేల వరకు భారీ మెజార్టీ రావడం బట్టి చూస్తే.. వార్ వన్ సైడ్ లా మారిపోయింది. వైఎస్సార్సీపి మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి ప్రచారంలో దూసుకెళ్లారని.. ముక్కా శ్రావణి, వరుదు కళ్యాణి మధ్య హోరాహోరీ పోరు తప్పదని జరిగిన ప్రచారం అంతా వట్టి దేనని తేలిపోయింది. కూటమి అభ్యర్థులకు అనుకూలంగా సునామీ లా ఫలితాలు వెల్లడ య్యాయి. అయితే కూటమి అభ్యర్థులకు పోటీగా కొంతమంది రెబల్స్ బరిలో నిలవడంతో పాటు కీలక ప్రజా ప్రతినిధులు కొందరు ప్రచార ఘట్టంలో ఆసక్తిగా పాల్గొనలేదనే ప్రచారం తో ఫలితాలు ఎలా ఉంటాయోనని ఆ పార్టీల శ్రేణులు కొంత దిగులు చెందాయి. అయితే ప్రజలు మాత్రం కూటమికి పట్టం కట్టారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా అనేక ఎన్నికల్లో నిలిచిన విశాఖ అర్బన్ ప్రాంతం ఈ ఎన్నికల్లో కూడా కూటమి వైపే మొగ్గు చూపింది. అన్నీ తానై..నడిపించిన ఎంపీ శ్రీభరత్ జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయ ధంకా మోగించడం వెనుక విశాఖ లోక్ సభ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్ కీలకంగా వ్యవహరించారు. కూటమి తరపున మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో తొలుత పలు పేర్లు వినిపించాయి. కొందరు ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. చివరికి రాజకీయ కుటుంబం నుంచి వచ్చి.. కార్పొరేటర్‌గా అనుభవం గల ముక్కా శ్రావణిని కూటమి తరుపున టీడీపీ మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో కూడా తర్జనభర్జనలు జరిగాయి. తమకు పార్టీ టికెట్ దక్కకపోవడం తో కొందరు సీనియర్లు రెబెల్స్‌గా బరిలో దిగారు. అయితే అభ్యర్థులు ఎంపిక నేపథ్యంలో కూడా ఎంపీ శ్రీ భరత్ కీలక పాత్ర పోషించారని..తామనుకున్న వారికి టికెట్టు ఇప్పించుకోలేని కొంతమంది ప్రజాప్రతినిధులు కినుక వహించారని ప్రచారం జరిగింది. అటువంటివారు కూటమి అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ప్రచారంలో మొక్కుబడిగా పాల్గొన్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమయ్యింది. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గంలో పోటీ చేసిన 8వ పేజీలో

మాజీ మండలి చైర్మన్ డాక్టర్ ఏ. చక్రపాణి మృతి పట్ల

స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంతాపం

విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ డాక్టర్ ఏ.చక్రపాణి మృతి పట్ల ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మండలి చైర్మన్‌గా పార్లమెంటరీ సంప్రదాయాలను కాపాడటంలో చక్రపాణి చేసిన విశేష కృషిని స్పీకర్ కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. చక్రపాణి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మేయర్, కార్పొరేటర్ బ్యాలెట్‌లలో ఒకే గుర్తు

మూర్తి యాదవ్‌తో సహా కొందరి ఓటమికి ఇదే కారణం

స్పెషల్ కరస్పాండెంట్- ప్రభాతవార్త

ప్రజలకు మేలు చేయటం, అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాదు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేవారికి ఎన్నికల ప్రక్రియ పూర్తిగా తెలిసి ఉండాలి. గుర్తు పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఓటర్లను బాగా అప్రమత్తం చేయాలి. జనసేన కార్పొరేటర్‌గా ఉంటూ ఉద్యమకారుడుగా రాష్ట్రవ్యాప్తంగా పేరుపడ్డ పీతల మూర్తి యాదవ్‌కు జనసేన టికెట్ లభించలేదు. తాను ప్రాతినిధ్య వహించిన జీవీఎంసీ 26వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కప్పు సాసర్ గుర్తు మీద పోటీ చేశారు. బ్యాలెట్లో ఆయన 8వ పేజీలో

మాకవరపాలెంలో వైసీపీకి భారీ షాక్..

టీడీపీలోకి పోటెత్తిన వలసలు

రామన్నపాలెం పంచాయతీ పరిధిలో 25 కుటుంబాల నుంచి 120 మంది చేరిక-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ -మున్సిపల్ ఫలితాలే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలోనూ పునరావృతం: ఎంపి విజయ్ ధీమా

8లో

ఎన్నికల సిబ్బందికి భోజన కష్టాలు..

మధ్యాహ్నం మూడు గంటలైనా అందని భోజనం- ఉపాధ్యాయుల ఆందోళన.. భోజనం వద్దు డబ్బులు ఇచ్చేయండి అంటూ నిరసన

రాంబిల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:

ఎన్నికల విధుల నిర్వహణకు హాజరైన సిబ్బందికి కనీస భోజన సౌకర్యాలు కల్పించడంలో అధికారుల ఏర్పాట్లు లోపభూయిష్టంగా ఉన్నాయంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాంబిల్లి మండలంలో బుధవారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధుల్లో సుమారు 670 మంది ఉద్యోగులు, సిబ్బంది 8వ పేజీలో

కూటమి కార్పొరేటర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకోవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -కూటమి మేయర్ అభ్యర్థి, కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలిపిన విశాఖ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

8లో

గీతం ఆసుపత్రిలో

అత్యవసర వైద్య సేవా విభాగం

విశాఖపట్నం- ప్రభాతవార్త

రుషికొండ సమీపంలో గల గీతం ఆసుపత్రి (జిమ్‌సర్) అత్యవసర సమయంలో తక్షణ వైద్య సేవలు అందించడానికి "అత్యవసర వైద్య సేవా విభాగాన్ని" బుధవారం ప్రారంభించిందని ఆసుపత్రి పర్యవేక్ష అధికారి డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఈ వైద్య విభాగంలో అత్యవసర వైద్య సేవలపై అనుభవం గల వైద్య నిపుణుడితో పాటు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. గీతం ఆసుపత్రికి 7 కిలోమీటర్ల పరిధిలో గల నగర ప్రజలు ఈ అత్యవసర వైద్య సేవలు పొందవచ్చునన్నారు. 24 గంటలూ పనిచేసే ఈ కేంద్రం రహదారి ప్రమాదాలు, అత్యవసర ఆరోగ్య సేవలకు 8వ పేజీలో

విజ్ఞాన భారతి హైస్కూల్‌లో

విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం ప్రాంతం ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2026లో భాగంగా విజయనగరంలోని మహారాణిపేటలో ఉన్న విభాన భారతి హైస్కూల్ విద్యార్థులకు నిజాయితీ, నైతిక విలువలు, పారదర్శకత, అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కారక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ విజయనగరం ప్రాంతీయ మేనేజర్ డి.తిరుపతిరాజు, విజ్ఞాన భారతి హైస్కూల్, మహారాణిపేట బ్రాంచ్ చైర్మన్ ఎ.శ్రీనివాసరావు, బ్యాంక్ విజిలెన్స్ నోడల్ అధికారి వేణు ధనంజయ, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సాయికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వామి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల 8వ పేజీలో

రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న

ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త

రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తున్నది. రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో భారతీయ యువతను మోసం చేసి, ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్న ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరికను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడమైనది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువతను కొన్ని ప్రైవేట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, అక్రమ ఏజెంట్లు ఇతర ఉద్యోగాలు, అధిక వేతనాలు, మెరుగైన ఉపాధి అవకాశాల పేరుతో విదేశాలకు పంపి స్తున్నట్లు సమాచారం అందుతోంది. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, యువతను రష్యాకు పంపిన 8వ పేజీలో

ప్రమాణ స్వీకారం చేయకముందే ప్రజాసేవలో నిమగ్నమైన

నూతన చైర్‌పర్సన్ పద్మావతి చింతకాయల

నర్సీపట్నం- ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా గెలుపొందిన పద్మావతి చింతకాయల గెలిచిన మరుసటి రోజే తన కార్యదక్షతను చాటుకున్నారు. ఇంకా ఆమె అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయకముందే ప్రజా సేవలో నిమగ్నమై ఆదర్శంగా నిలిచారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నర్సీపట్నంలోని వెంకనాయుడుపేట ప్రాంతంలో కాలువలు పొంగిపొర్లుతున్నాయని స్థానికుల నుంచి వచ్చిన ఒక ఫోన్ కాల్‌కు ఆమె తక్షణం స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ కాలువల పరిస్థితిని స్వయంగా 8వ పేజీలో

నర్సీపట్నంలో వైసీపీ దుకాణం బంద్..

ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు -కుల, మత రాజకీయాలకు అతీతంగా ప్రజల తీర్పు.. నర్సీపట్నంలో నూతన శకం ప్రారంభం -రూ.267.75 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు చేపడతాం : రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్

నర్సీపట్నం, ప్రభాతవార్త

వైసీపీ నాయకత్వం పూర్తిగా విఫలమైందని, నర్సీపట్నంలో ఆ పార్టీ దుకాణం మూతపడిందని రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ విమర్శించారు. ఆ పార్టీ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైన సమయంలో వారికి అండగా నిలబడాల్సిన నాయకులు పట్టించుకోలేదని, ఇళ్లకు తాళాలు వేసుకుని దాక్కున్నారని ఎద్దేవా చేశారు. బలిఘట్టంలో ఒక రైతును ఓడించేందుకు డమ్మీ అభ్యర్థిని బరిలోకి దించారని 8వ పేజీలో

పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో

బయలుదేరిన ఉపాధ్యాయులు

కసింకోట, నవంబర్ 4, ప్రభాతవార్త

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల జరగనున్న నేపథ్యంలో బుధవారం కసింకోట జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల నుండి ఎన్నికల సామాగ్రితో ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లారు. వీరు బస్సులలో, మినీ వ్యాన్లలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసామని మండల ఎన్నికల అధికారి సూర్యలక్ష్మి తెలిపారు. అనకాపల్లి డిఎస్పి పి వి నరసింహారావు పర్యవేక్షణలో కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై కే. లక్ష్మణరావు మండలంలో గట్టి పోలీసు బందోబస్తు ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేశారు.

నాలుగు మండలాల్లో పరిషత్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

203 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కును వినియోగించుకోనున్న 1,62,407 మంది ఓటర్లు

8లో

అల్లూరి జిల్లాలో స్థానిక సంస్థల

జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదీ గురువారం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వాహణకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం జిల్లాలో పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసింది. జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసారు. పోలింగ్ నిర్వాహణకు ఆయా పోలింగ్ 8వ పేజీలో

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు -పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్, ఎన్నికల సామగ్రితో తరలి వెళ్ళిన ఎన్నికల సిబ్బంది -పోలింగ్ కేంద్రాలు వద్ద భారీ పోలీస్ బందోబస్తు

పరిషత్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జేసీ విద్యాధరి

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

గురువారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఆనందపురం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ హాల్లో చేపట్టిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను, సిబ్బంది తరలింపునకు కల్పించిన సదుపాయాలను చూశారు. అలాగే కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, కౌంటింగ్ టేబుళ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి అందే సమాచారం, పోలింగ్ సరళి నివేదికల స్వీకరణ, సమాచారాన్ని క్రోడీకరించి ఉన్నతాధికారులకు నివేదించే విధానంపై సిబ్బందితో మాట్లాడివివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిపోర్టింగ్ విధానంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో జనరల్ అబ్జర్వర్, జీసీసీ ఎండీ శోభిక, జెడ్పీ సీఈవో నారాయణమూర్తి, స్పెషల్ ఆఫీసర్ పూర్ణిమా దేవి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి భోజన కష్టాలు..

7వ పేజీ తరువాయి ..

పాల్గొన్నారు. అయితే ఇంత పెద్ద సంఖ్యలో సిబ్బంది విధులకు హాజరైనప్పటికీ, వారికి అవసరమైన భోజన ఏర్పాట్లు సక్రమంగా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి ఎన్నికల విధుల్లో నిమగ్నమైన సిబ్బందికి మధ్యాహ్నం రెండున్నర గంటలు దాటినా భోజన సౌకర్యం అందుబాటులోకి రాక పోవడంతో ఆకలితో అలమటించారు. భోజనాల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి రావడంతో పలు వురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం మూడు గంట లైనా భోజనం పెట్టకపోతే ఎన్నికల విధులు ఎలా నిర్వహించాలంటూ కొందరు ఉపాధ్యాయులు నిరసనకు దిగారు. తమకు భోజనం అవసరం లేదని, దానికి బదులుగా భోజనానికి కేటాయించిన డబ్బులు అయినా చెల్లించాలని డిమాండ్ చేశారు. చివరకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భోజనాలు చేరుకున్న ప్పటికీ, సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పలువురు సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న అరకొర కూరలతోనే చాలామంది భోజనం సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కొందరు ఉద్యోగులు భోజన సౌకర్యాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా బుధవారం ఉదయం అల్పాహారం కూడా చాలామంది సిబ్బందికి అందలేదని పలువురు ఉద్యోగులు వాపోయారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే సిబ్బందికి కనీస అవసరాలైన అల్పాహారం, భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించడం పట్ల ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరోవైపు మురసు తుఫాను ప్రభావంతో ఏకధాటిగా చినుకులు పడుతుండటంతో భోజనాల సరఫరాలో ఆలస్యం జరిగిందని అధికారులు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఎన్నికల విధులు ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు వందలాది మంది సిబ్బంది శ్రమిస్తున్న నేపథ్యంలో, వారికి తగిన ఆహారం, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు ముందుగానే అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగు మండలాల్లో పరిషత్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

విశాఖపట్నం, 4 నవంబరు, ప్రభాతవార్త

ఈ నెల 5 గురువారం జరుగనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల పోలింగ్ కోసం ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ప్రశాంతంగాపోలింగ్నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లనుజిల్లాయంత్రాంగం పూర్తి చేసింది. పోలింగ్ అనంతరం భీమునిపట్నం, పద్మనాభం మండలాలకు చెందిన బాలట్ బాక్స్‌లను భీమునిపట్నంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకుతరలించనున్నారు. ఆనంద పురం మండలం నుండి అదే మండల అధికారి కార్యాలయం వద్దకు, పెందుర్తి మండలానికి చెందిన బాలట్ బాక్స్ లను పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్దకు తరలిస్తారు. ఈ ఎన్నికల కోసం 228 పి.ఓ లు, 235 మంది ఎపిఓలు, 698 మంది ఓపిఓలని నియమించారు. మొత్తం 203 పోలింగ్ స్టేషన్లలో 1,62,407 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. సున్నిత పోలింగ్ స్టేషన్లలో సిసి టివిలను ఏర్పాటు చేసి, అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబకాస్టింగ్ వీడియో కవరేజ్ ఏర్పాట్లను చేసారు. పోలింగ్ సరళిని పరిశీలించడానికి, రిపోర్టింగ్ కోసం జిల్లా పరిషత్తులో కమాండ్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేసారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని రిపోర్ట్ చేయడానికి ఏర్పాట్లు చేసారు.

నేడే విశాఖ జడ్పీ ఎన్నికల పోలింగ్..

7వ పేజీ తరువాయి ..

మండలానికి చెందిన బ్యాలెట్ బాక్సులను ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో, పెందుర్తి మండలానికి చెందిన బ్యాలెట్ బాక్సులను పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచనున్నారు.

అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా పెందుర్తిలో పర్యటించిన ఆయన, పోలింగ్ నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరిం చాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పర్యవేక్షిస్తూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వ హించాలని ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తలొగ్గకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

నర్సీపట్నంలో వైసీపీ దుకాణం బంద్..

7వ పేజీ తరువాయి ..

ఆరోపించారు. పవిత్రమైన సృష్టిక్షేత్రం జోలికి రావద్దని ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ, పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల ఊరేగింపును లారీలతో అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ పరిణామాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని, ఆయా వార్డుల్లోనూ వైఎస్సార్సీపీకి పరాభవం తప్పలేదని అన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు తమ కార్యకర్తలను కాపాడుకోవాలని హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను ఉపయోగించుకోవడం, స్వార్థ రాజకీయాలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ అభ్యర్థి చింతకాయల పద్మావతికి కొన్ని కులాల ఓట్లు పడవంటూ ప్రతిపక్షాలు చేసిన ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని విజయ్ అన్నారు. కుల, మత, ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఓటు వేసి కూటమికి పట్టం కట్టారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో తాను ఎక్కడా వ్యక్తిగత విమర్శలకు దిగకుండా అభివృద్ధి అంశాలనే ప్రజల ముందు ఉంచానని తెలిపారు. రాజకీయాల్లో పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. నర్సీపట్నం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయం సాధించడంతో పట్టణంలో నూతన శకం ప్రారంభమైందని విజయ్ అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చింతకాయల పద్మావతి బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. నర్సీపట్నం ప్రజలు ఎంతో తెలివైన వారని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఆలోచించి తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థికి 23,114 ఓట్లు రావడం ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పునకు నిదర్శనమని అన్నారు. మొత్తం 40 వార్డులకు గాను 39 వార్డుల్లో కూటమి అభ్యర్థులు, ఇండిపెండెంట్లు, కూటమి మద్దతుదారులు విజయం సాధించారని తెలిపారు. ఎన్నికలు పూర్తిగా వన్‌సైడ్‌గా సాగాయని, బ్యాలెట్ బాక్సులు సైకిల్ గుర్తు ఓట్లతో కిక్కిరిసిపోయాయని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 30 వేల మెజారిటీ లభించగా, మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజలు అదే స్థాయిలో కూటమిపై నమ్మకం చూపించారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నర్సీపట్నం రాజకీయ చరిత్రలో ఒకే పార్టీ ఇన్ని వార్డులు గెలుచుకోవడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. అత్యల్పంగా 32 ఓట్ల మెజారిటీతో ఒక వార్డులో విజయం సాధించామని, బీ-ఫారం ఆలస్యమైన కారణంగా ఉంగరం గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థి సైతం భారీ మెజారిటీతో గెలవడం ప్రజల ఆదరణకు నిదర్శనమన్నారు. నర్సీపట్నం గడ్డ టీడీపీ అడ్డా అని, పట్టణంలోని వార్డులన్నీ కూటమిమయమయ్యాయని పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని విజయ్ స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లలో మంచినీటి ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం సుమారు రూ.267.75 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో నర్సీపట్నం అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పుడు తిరిగి అభివృద్ధిని గాడిలో పెడతామని చెప్పారు. రానున్న రోజుల్లో నాడు--నేడు అనే విధంగా పట్టణంలో స్పష్టమైన మార్పులు కనిపించేలా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. యువత తలసరి ఆదాయం పెంచడంతో పాటు మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. చైర్‌పర్సన్ చింతకాయల పద్మావతి త్వరలో తన పూర్తి స్థాయి అభివృద్ధి విజన్‌ను ప్రజల ముందుంచుతారని చెప్పారు. నాయకులకు, ప్రజలకు మధ్య నిరంతర సంబంధాలు ఉండేలా నేరుగా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే వ్యవస్థను తీసుకొస్తామని రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ వెల్లడించారు.

మున్సిపల్ తీర్పు.. కూటమి కేక!

7వ పేజీ తరువాయి ..

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆయన మర్యాదపూర్వకంగా కలసి, మిఠాయిలు తినిపించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మార్కు మార్గదర్శకత్వం, కూటమి ప్రభుత్వం అందిస్తున్న శరవేగవంతమైన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మరోసారి బ్రహ్మరథం పట్టారని కొనియాడారు. విపక్షాలు రచించిన కుట్రలు, అల్లిన అసత్య ప్రచారాలను జనం తృణప్రాయంగా తోసిపుచ్చారని ఈ తీర్పుతో తేలిపోయిందన్నారు. కూటమి విజయానికి క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన మూడు పార్టీల నాయకులు, సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలు, గెలుపొందిన అభ్యర్థులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘన విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని, అదే వినయంతో జనం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని పల్లా స్పష్టం చేశారు.

మేయర్, కార్పొరేటర్ బ్యాలెట్‌లలో ఒకే గుర్తు

7వ పేజీ తరువాయి ..

సీరియల్ నెంబర్ 7. మేయర్ బ్యాలెట్‌లో స్వతంత్ర అభ్యర్థి కప్పు సాసర్ గుర్తు కూడా ఏదో నెంబర్‌లోనే ఉంది. ఆయన వార్డులో ఎవరు అదగకపోయినా, ఎవరికి ఆ అభ్యర్థి తెలియక పోయినా మేయర్ కప్పు సాసరకు 690 ఓట్లు పడ్డాయి. ఫలితంగా మూర్తి యాదవ్ 60 ఓట్ల తేడాతో ఓడ పోయారు. 100వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ రెబల్‌గా ఉంగరం గుర్తుపై పోటీ చేసిన సీనియర్ కార్పొ రేటర్ లేళ్ళ కోటేశ్వరరావు వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ వార్డులో ఉంగరం గుర్తు మేయర్ స్వతంత్ర అభ్యర్థికి 1400 ఓట్లు వచ్చాయి. మేయర్ స్వతంత్ర అభ్యర్థుల గుర్తుల బారి నుంచి ఒకరిద్దరు తృటిలో బయటపడ్డారు. భవిష్యత్తులో మేయర్ అభ్యర్థులకు ఇచ్చిన గుర్తులు, కార్పొరేటర్ అభ్యర్థులకు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలేమో?

మాకవరపాలెంలో వైసీపీకి భారీ షాక్..

మాకవరపాలెం, ప్రభాతవార్త

మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రామన్నపాలెం పంచాయతీ పరిధి లోని చిన్నరాచపల్లి, ముసిడిపాలెం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అడిగర్ల శీను, ఏక రాములు ఆధ్వర్యంలో చిన్నరాచపల్లి నుంచి 15 కుటుంబాలకు చెందిన 70 మంది, ముసిడిపాలెం నుంచి 10 కుటుంబాలకు చెందిన 50 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో ప్రధానంగా చందక, దేవర, సుర్ల, బొండల, రుత్తల, కొమరవోలు, లగుడు, పైల, రెడ్డి తదితర కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. అనంతరం చింతకాయల విజయ్ మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్టీలోకి ఈ స్థాయిలో భారీ చేరికలు రావడం శుభపరిణామం అన్నారు. నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నర్సీపట్నంలో వైసీపీ పూర్తిగా ఖాళీ అయి పోయిందని ఆయన విమర్శించారు. కేవలం అభివృద్ధిని చూసే నర్సీపట్నం ఓటర్లు ఓటేశారని, రేపు జరగ బోయే పరిషత్ (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల్లో కూడా మళ్ళీ అదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లాలో స్థానిక సంస్థల ...

7వ పేజీ తరువాయి ..

కేంద్రాలకు ఎన్నికల అధికారులను, సిబ్బందిని బుదవారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల బ్యాలెట్ పత్రాలు, సామగ్రితో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాల్లో 11 జెడ్పీటీసీలు 172 ఎంపీటీసీలు స్థానాలు ఉండగా 11జెడ్పీ స్థానాలకు 70 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా జిల్లాలో 172 ఎంపిటిసి స్థానాలు ఉండగా 617 మంది అభ్యర్థులు వివిధ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నా రు. జిల్లాలో 244గ్రామ పంచాయితీలు ఉండగా జిల్లా వ్యాప్తంగా 4లక్షల 98 వేల 467 మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళా ఓటర్లు 2లక్షల56వేల997 మంది ఓటర్లు ఉండగా పురుష ఓటర్లు 2లక్షల,41 వేల447మంది ఓటర్లు ఉండగా ఇతరులు 23మంది ఓటర్లు ఉన్నారు.ఈ మొత్తం ఓటర్లు ఈ నెల 5వ తేదీన జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అల్లూరి జిల్లాలో స్థానిక సం స్థల ఎన్నికలు పోలింగ్ నిర్వహించేందుకు 617 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసారు. ఈ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు 20 శాతం రిజర్వులు అందుబాటు లో ఉంటారు. ఈ ఎన్నికలకు 3,702 మంది ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులను విధులు నిర్వహించను న్నారు. అలాగే78 మంది జోనల్ అధికారులు, 117 రూట్ అధికారులు విధులు నిర్వహించను న్నారు. 149 సున్నితమైన కేంద్రాలు91 అత్యంత సున్నితమైన కేంద్రాలను పోలీసులు గుర్తించారు.అలాగే జిల్లాలో 44 రిమోట్ కేంద్రాల్లిబుడయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పోలింగ్ సమయం కుదించి పోలింగ్ నిర్వహించ నున్నారు.జిల్లాలో స్తానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం,ఇటు జిల్లా పోలీస్ యంత్రాంగం సర్వం సిద్ధం చేసి పకడ్బందీ ఏర్పాట్లు పార్టీ చేసింది.

రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో యువతను...

7వ పేజీ తరువాయి ..

అనంతరం వారిపై ఒత్తిడి తెచ్చి సైన్యంలో చేరేలా చేస్తున్నట్లు, అధిక వేతనాల ఆశ చూపుతున్నట్లు లేదా తప్పుడు కేసుల్లో ఇరికించి బలవంతంగా సైనిక కార్యకలాపాల్లో పాల్గొనేలా చేస్తున్నట్లు పలు ఆందోళనకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పరిణామాల వల్ల యువత ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, వారి కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత, విదేశీ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది. విదేశీ ఉద్యోగాల పేరుతో ప్రచారం చేసే ఆకర్షణీయమైన ప్రకటనలు, అధిక వేతనాల హామీలు, సులభమైన నియామక ప్రక్రియలు, తక్కువ వ్యవధిలో విదేశాలకు పంపిస్తామనే వాగ్దానాల పట్ల విద్యార్థులు, నిరుద్యోగ యువత మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గుర్తింపు, అనుమతులు లేని ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, అనధికారిక ఏజెంట్ల ద్వారా విదేశీ ఉద్యోగాలకు వెళ్లడం సురక్షితం కాదు. విదేశాలకు వెళ్లే ముందు సంబంధిత ఉద్యోగ ఒప్పందాలు, వీసా వివరాలు, ఉద్యోగ స్వరూపం, నియామక సంస్థల చట్టబద్ధత మరియు విశ్వసనీయతను సంబంధిత అధికారిక సంస్థల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి. ముఖ్యంగా ఉద్యోగాల పేరుతో రష్యా లేదా ఇతర దేశాలకు పంపించి, సైనిక శిక్షణ లేదా సైన్యంలో చేరేలా ఒత్తిడి చేసే మోసపూరిత ప్రయత్నాల పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరం. ఇటువంటి అనుమానాస్పద ఆఫర్లు, ఏజెంట్లు లేదా సంస్థల వివరాలను సంబంధిత ప్రభుత్వ అధికారులకు, పోలీసు శాఖకు తెలియజేయాలి. విదేశీ ఉద్యోగాల కోసం తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, పూర్తి స్థాయి విచారణ మరియు ధృవీకరణ అనంతరమే ముందడుగు వేయాలని యువతకు సూచించడమైనది.

కూటమి కార్పొరేటర్లను సన్మానించి శుభాకాంక్షలు

7వ పేజీ తరువాయి ..

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని శివాజీపాలెంలోని క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ పరిధిలో విజయం సాధించిన పలువురు కూటమి కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజయం సాధించిన కార్పొరేటర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సమన్వయంతో పనిచేసి దక్షిణ నియోజకవర్గంతో పాటు విశాఖ నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అదేవిధంగా కూటమి మేయర్ అభ్యర్థి, కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలిపిన విశాఖ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రమాణ స్వీకారం చేయకముందే ..

7వ పేజీ తరువాయి ..

పరిశీలించి, కాలువలలో నీటి ప్రవాహానికి ఆటంకం ఎక్కడి నుంచి ఉత్పన్నమవుతుందో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఫోన్లో మాట్లాడి, వెంటనే సిబ్బందిని పంపించి కాలువల్లో నీరు సాఫీగా వెళ్లేలా తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. పదవి చేపట్టి అధికారికంగా బాధ్యతలు స్వీకరించకముందే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆమె చూపిన ఈ చొరవ మరియు అంకితభావాన్ని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజ్ఞాన భారతి హైస్కూల్‌లో..

7వ పేజీ తరువాయి ..

విద్యార్థులు ప్రధాన గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రాంతీయ మేనేజర్ డి.తిరుపతిరాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రతి ఒక్కరి జీవితంలో నిజాయితీ, నైతికత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంతో ముఖ్యమని వివరించారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులు నైతిక విలువలను అలవర్చుకోవాలని, అక్రమాలు, అవినీతికి దూరంగా ఉంటూ సమాజంలో నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవి నీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యా ర్థుల్లో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక బాధ్యత వంటి విలువలపై అవగాహన కల్పిం చారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే నైతిక విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహనను బ్యాంకింగ్ రంగానికే పరిమితం చేయకుండా విద్యాసంస్థలు, సమాజంలోని అన్ని వర్గాలకు విస్తరించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం ప్రాంతం ఇటువంటి కార్యక్ర మాలను నిర్వహిస్తోంది. సమృద్ధి కోసం నిజాయితీ- ప్రొబిటి ఫర్ ప్రాస్పెరిటీ అనే సందేశంతో నిజాయితీ, నైతికత, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం పిలుపునిచ్చింది.

జనసేన కౌన్సిలర్లకు ఎంపీ చింతకాయల విజయ్ ఘన సత్కారం

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుపొందిన కూటమి (జనసేన) నాయకులు పంచాడ హరినాథ్, రామ కృష్ణలను రాజ్యసభ సభ్యులు చింత కాయల విజయ్ ఘనంగా సత్కరిం చారు. నూతనంగా ఎన్నికైన వీరిద్దరినీ ఆయన గజమాలతో సత్కరించి, ప్రత్యే కంగా అభినందించారు. ఈ సందర్భం గా ఎంపీ విజయ్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయ కుండా వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూర్యచంద్ర, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతం ఆసుపత్రిలో అత్యవసర ..

7వ పేజీ తరువాయి ..

తక్షణం స్పందిస్తుందని, సంఘటనా స్థలంలో రోగిని లేదా క్షత గ్రాత్రులను పరిశీలించడం, అక్కడికక్కడే పునరుజ్జీవన చికిత్స ప్రారంభించడం, అత్యవసరం అనుకుంటే ఆసుపత్రికి ప్రత్యేక ఆంబులెన్స్‌లో తరలిం చడం చేస్తారని తెలిపారు. అత్యవసర సేవల కోసం మొబైల్ నెం 9514104104ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

కూటమికి నీరా'జనం'

7వ పేజీ తరువాయి ..

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం లో విస్తృతంగా పాల్గొన్నప్పటికీ ఒకరిద్దరూ మాత్రం అంత శ్రద్ధ చూపలేదనే భావన కొందరిలో వ్యక్తమయ్యింది. వారు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొనకపోవడానికి కారణం ఏమైనప్పటికీ ఫలితాల వెల్లడిలో కూటమి ప్రభంజనం కనిపించడంతో ఇప్పుడు అవి ఏమీ చర్చకు వచ్చే పరి

ముంపులో కూర్మన్నపాలెం కాలనీలు

పరామర్శించిన వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి అమ్మిరెడ్డి మురళీధర్ రెడ్డి -బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందజేత

గాజువాక,నవంబర్ 4,ప్రభాతవార్త

తుఫాను తీవ్రతతో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కూర్మన్నపాలెం పరిధిలోని భరత్ నగర్, కొత్త రాసాలమ్మ కాలనీలు జలమయ మయ్యాయి. నీటి ప్రవాహానికి డ్రెయిన్లు పొంగి పొర్లి మురుగునీరు, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న 100వ వార్డు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి మురళీధం రెడ్డి బుధవారం సదరు ముంపు ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారికి తక్షణ సహాయంగా నగదు పంపిణీ చేశారు. డ్రెయిన్లు నిండిపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని, వెంటనే పూడికతీత పనులు చేపట్టి నీటి ఉపశమన చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఫోన్ ద్వారా కోరారు. ఈ పర్యటనలో వార్డు అధ్యక్షుడు చేగొండి శ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, పట్నాల రాజు, దుర్గ, దేవా, పండు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్పొరేటర్ సునీతకు కెఎన్ఆర్ అభినందనలు

గాజువాక, నవంబర్ 4 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో గెలుపొందిన గాజువాక నియోజకవర్గం 85వ వార్డు కూటమి భాజపా కార్పొరేటర్ గొర్రపాటి సునీతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ గాజువాక బీజేపీ ఇంచార్జ్ కర్రంరెడ్డి నరసింగరావు ప్రత్యేకంగా అభినం దించారు. విశాఖపట్నంలోని మాధవ్ క్యాంపు కార్యాల యంలో గాజువాక నియోజకవర్గ భాజపా నాయకులు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సునీతను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించారు. కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సుహాసిని ఆనంద్, నాయకులు సంతోష్ నాయుడు, బగ్గు ఈశ్వరరావు, కృష్ణారెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌గా నూకరాజు ఘనవిజయం...అభినందించిన కెఎన్ఆర్

గాజువాక,నవంబర్ 4,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 88వ వార్డు జి.వి.ఎం.సి. ఉపఎన్నికల్లో కూటమి బలపరిచిన భాజపా అభ్యర్థి సిరసపల్లి నూకరాజు 2,362 ఓట్ల భారీ మెజార్టీతో కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించారు. విజయం సాధించిన నూక రాజుకు భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నాయకులు బగ్గు ఈశ్వరరావు, సురేష్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు శాలువా, కండువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు ప్రజలు చూపించిన ఆదరాభిమానాలు, కూటమి నాయకులు, కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

గాజువాక, నవంబర్ 4, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గాజువాక జోన్ పరిధిలోని సిద్ధార్థ నగర్ మంచినీటి శుద్ధి కర్మాగారంలోకి భారీగా నీరు చేరింది. ప్లాంట్‌లోని పంపింగ్ మోటార్లు, ఎలక్ట్రికల్ కేబుళ్లు నీట మున గడంతో తాగునీటి పంపింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం అధికారులు యంత్రాల శుభ్రత, మరమ్మతు పనులను చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో (బుధ, గురువారాలు) గాజువాక జోన్ పరిధిలోని 99, 100, 101వ వార్డుల్లో (పాత వార్డులు: 86, 87) తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తూ, మంచినీటి విభాగ సిబ్బందికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పద్మనాభం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కి పకడ్బందీ ఏర్పాట్లు

పద్మనాభం, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ఈ నెల ఐదువ తేదీన జరగనున్న 15 ఎంపీటీసీ, జెడ్పిఒటీసీ స్థానాల ఎన్నికల సంబందించి పోలింగ్‌కి మండల స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.లక్ష్మీపతి ఆధ్వర్యంలో మండల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అధికారులు అందజేసారు. అలాగే వికలాంగులు, వృద్దులకు ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు చక్రాల సైకిల్లును ఏర్పాటు చేశారు. అయితే మండలాన్ని ఐదు రూట్లు, ఐదు జోనులుగా విభజించారు.మండలంలో 22 గ్రామ పంచాయతీలలో ఉన్న 56 పోలింగ్ కేంద్రాలలో 336 మందిని పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల సామగ్రి పంపిణీని జె.సి.విద్యాధరి పరిశీలించి సుచినలు అందజేశారు. 42,388 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

పద్మనాభం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన పోలీసు కమిషనర్

పద్మనాభం, నవంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో గురువారం జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సంబందించి భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సి.ఐ. చంద్రమౌళి చెప్పారు. ఈ మేరకు విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖబ్రత్ బాగ్చీ పద్మనాభం పోలింగ్ కేంద్రాన్ని పరీశీలించారు. అయితే ఇరవై రెండు పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల వద్ద 220 మంది పోలీసులను ఏర్పాటు చేశారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షను విధించినట్లు చెప్పారు.

దీపావళి సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి సూచనలు పాటించాలి

దీపావళి సందర్భంగా బాణసంచా వినియోగంపై మార్గదర్శకాలు -నిషేధించిన బాణాసంచా తయారు చేయడం, విక్రయాలు, కాల్చడం నేరమే -బాణాసంచా కాల్చి పశుపక్ష్యాదులకు హాని చేయవద్దు -జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

విశాఖపట్నం, నవంబర్ 4 ప్రభాత వార్త

దీపావళి సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్విరాన్మెంటల్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవి రత్నం కోరారు. ఈ మేరకు బుధ వారం మధ్యాహ్నం ఎంవిపి కాలనీలో విలేకరులతో మాట్లాడారు. దీపా వళి సందర్భంగాబాణసంచావినియోగంపై మార్గదర్శకాలు ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, మెంబర్ సెక్రటరీ ఎస్. శ్రీశరవ ణన్ అందరికీ పంపించారని ఆయన వివరించారు. మనుషులతో పాటు పశుపక్ష్యాదుల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకుందాం అన్నారు. ప్రధానంగా పసి పిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు ఉన్న వారిని దృష్టిలో ఉంచుకుని బాణాసంచా కాలుష్యాన్ని నివారించాలి అని కోరారు. ప్రధానంగా బాణసంచా తయారీ, విక్రయాలు, వినియోగంపై భారత సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ జారీ చేసిన ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కఠినంగా అమలు చేయడం గురించి ఈ మార్గదర్శకాలను వివిన్న ప్రభుత్వ శాఖలకు స్వచ్ఛంద సేవా సంస్థలకు పంపించడం జరిగింది అన్నారు. భారత సుప్రీంకోర్టు 29-10-2021, 15-10-2025, 30-09-2026, 15-10-2026 తేదీల్లో జారీ చేసిన ఉత్తర్వులు ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారని వివరించారు. ముఖ్యంగా గాలి నాణ్యత మితమైన స్థాయిలో , అంతకంటే మెరుగ్గా ఉన్న పట్టణాలు, నగరాల్లో గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి సంబంధించిన సూచనలుజారీచేయబడ్డాయన్నారు. నిషేధిత బాణసంచా, జాయింట్ క్రాకర్స్‌పై కాల్చరాదు అన్నారు. వరుసగా పేలే బాణసంచా, నిషేధిత రసాయన పదార్థాలు కలిగిన బాణసంచా. బేరియం లవణాలు వంటి నిషేధిత రసాయనాలు కలిగిన బాణసంచా తయారీ, విక్రయం, రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని ఆదేశించారు అని వివరించారు. భారత సుప్రీంకోర్టు 30-09-2026 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం, జాయింట్ గ్రీన్ క్రాకర్స్ తయారీకి సంబంధించిన అనుమతి కలిగిన అన్ని తయారీదారులు నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నాగ్‌పూర్ వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. బాణసంచా కాల్చే సమయాలపై పరిమితులు, ప్రభుత్వ నియంత్రణ మార్గదర్శకాలు, న్యాయస్థానాల ఆదేశాల ప్రకారం అనుమతించిన సమయాల్లో మాత్రమే గ్రీన్ క్రాకర్స్ కాల్చాలని ప్రభుత్వంమార్గదర్శకాల్లో పేర్కొంది అన్నారు. అక్రమ బాణసంచా విక్రయాలను అరికట్టాలని కోరారు. శబ్ద, వాయు కాలుష్యస్థాయిలనునియంత్రించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిషత్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాలును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, నవంబర్ 04, ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న పరిషత్ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందు కు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరిషత్ ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్‌ను, ఓట్ల లెక్కింపు కోసం సిద్ధం చేసిన కౌంటింగ్ హాలును కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల సిబ్బందికి అందిస్తున్న సామగ్రి, రికార్డులు, ఇతర ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పూర్తి సామగ్రిని సరిచూసుకొని తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర ముఖ్యమైన సామగ్రిని నిర్దేశించిన నిబంధనల ప్రకారం భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, పర్యవేక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్న కౌంటింగ్ హాలును పరిశీలించి, అవసరమైన మౌలిక సదుపాయాలు, కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది విధుల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిపారదర్శకతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు, వారి ఏజెంట్లకు నిబంధనల మేరకు అవసరమైన ఏర్పాట్లు కల్పిస్తూ, ప్రతి దశలో ఎన్నికల నిబంధనలు కచ్చితంగాఅమలుచేయాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ నుంచి పోలింగ్ నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల భద్రత, ఓట్ల లెక్కింపు వరకు ప్రతిఅంశాన్ని సమన్వయంతో నిర్వహిం చాలని, సంబంధిత అధికారులు, సిబ్బంది పూర్తిబాధ్యతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత మైఖరి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, జిల్లా పరిషత్ సీఈవో నారాయణ మూర్తి, స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఏసీపీ, స్థానిక తహసిల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో ఆర్టీఐ కమిషనర్ పీఎస్ నాయుడు పర్యటన

విశాఖపట్నం, నవంబర్ 04, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్.నాయుడు నవంబర్ 5, 6 తేదీల్లో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు బుధవారం అధికారిక షెడ్యూల్ వచ్చింది. గురువారం ఉదయం 6.30 గంటలకు విజయవాడ నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ ద్వారా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుని బస చేస్తారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డులో ఎరుకుమాంబ ఆలయం సమీపంలోని 4డి దెంటల్ లాంజ్‌లో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అతిథి గృహానికి చేరుకొని రాత్రి విశాఖ పట్నంలోనే బస చేస్తారు. శుక్రవారం ఉదయం విశాఖ నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం బయలుదేరు తారు. అక్కడ అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో, అనంతరం ముఖలింగం గ్రామంలోని శ్రీ ముఖలింగేశ్వర స్వామి ఆలయంలో దర్శనం చేసుకుంటారు. తదుపరి తిరిగి విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ నుంచి విజయవాడకు తిరుగు పయణమవుతారు.

దీపావళి బాణాసంచా విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నగరవ్యాప్తంగా పోలీసుల ముమ్మర తనిఖీలు : పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, నవంబర్ 4 ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ హెచ్చరించారు. నవంబర్ 8న దీపావళి నేపథ్యంలో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బాణాసంచా దుకాణాలు, నిల్వ కేంద్రాలపై ముమ్మర తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాణాసంచా విక్రయాలకు లైసెన్స్ పొందాలనుకునే వారు తప్పనిసరిగా సంబంధిత నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణాల మధ్య కనీసం 15 మీటర్ల భద్రతా దూరం ఉండాలని, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, మతపరమైన ప్రదేశాల నుంచి కనీసం 100 మీటర్ల దూరంలో దుకాణాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్, అగ్నిమాపక, జీవీఎంసీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు, నిరభ్యంతర పత్రాలు పొందాలని స్పష్టం చేశారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి 18 సంవత్సరాలు పైబడి ఉండాలని, జీఎస్టీ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని సమర్పించాలని తెలిపారు. బాణాసంచా దుకాణాల్లో అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్లు, నీటి తొట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మండే పదార్థాలు, బహిరంగ మంటలు, ప్రమాదకరమైన విద్యుత్ పరికరాలను దుకాణాల్లో వినియోగించరాదన్నారు. అధీకృత తయారీదారుల నుంచి అనుమతించిన బాణాసంచా మాత్రమే కొనుగోలు చేసి విక్రయించాలని, గ్రీన్ క్రాకర్స్ విక్రయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వారికి బాణాసంచా విక్రయించరాదని, లైసెన్స్‌లో పేర్కొన్న పరిమితికి మించి నిల్వ చేయరాదని హెచ్చరించారు. దుకాణాల వద్ద కొనుగోలుదారులు క్యూలో తగిన దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలని, జనసమూహాన్ని నియంత్రించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు దుకాణ యజమానులు, సిబ్బంది ముందస్తు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

బాణాసంచా కాల్చేందుకు రెండు గంటలే అనుమతి

దీపావళి రోజున బాణాసంచా కాల్చేందుకు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. బహిరంగ బాణాసంచా ప్రదర్శనలకు ముందస్తు అనుమతులు పొందాలని, ప్రేక్షకులకు, ప్రదర్శన ప్రాంతానికి మధ్య కనీసం 100 మీటర్ల దూరం ఉండాలని తెలిపారు. అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

అక్రమ నిల్వలపై సమాచారం ఇవ్వండి

నగరంలోని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా బాణాసంచా నిల్వ చేస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే డయల్ 100/112కు, పోలీస్ కమిషనర్ ఫోన్ నంబర్ 7995095799కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమంగా బాణాసంచా నిల్వ చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

మూడు జిల్లాల ఆరోగ్య సూచికలపై స్టేట్ రివ్యూ మిషన్ కమిటీ సమీక్ష

విశాఖపట్నం, నవంబర్ 4 ప్రభాతవార్త

మూడు జిల్లాల్లోని వివిధ ఆరోగ్య సూచికలు, వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలుపై స్టేట్ రివ్యూ మిషన్ కమిటీ విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులను డీఎంహెచ్ఓ డాక్టర్ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా సత్కరించారు. కమిటీలో స్టేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. ప్రకాష్‌రావు, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.బి.ఎస్.హెచ్. దేవి, ఎ. వాసుబాబు తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో ఎన్‌హెచ్‌ఎం నిధుల వినియోగం, ఎన్‌సీడీ, ఆర్‌బీఎస్‌కే ఆరోగ్య సూచికలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆశా కార్యకర్తల విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కమిటీ సభ్యులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భానోజీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అనకాపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఉమావతి (డీపీఎంఓ-ఎన్‌హెచ్‌ఎం), శశిభూషణ్ (డీపీఓ), బి. రమేష్ (ఎన్‌హెచ్‌ఎం-ఏఓ) తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు భారీ భద్రత

విశాఖ క్రైమ్, నవంబర్ 4 ప్రభాతవార్త

విశాఖ రూరల్ పరిధిలోని నాలుగు మండ లాల్లో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల విధుల్లో 953 మందికి పైగా పోలీసులను నియమించడంతో పాటు 203 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బుధవారం పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పెందుర్తి, ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లో నాలుగు జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు 109 ప్రాంతాల్లో ఎన్నికలు జరగనున్నాయి. బందోబస్తులో భాగంగా రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా కొనసాగించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 360 డిగ్రీల భద్రత కల్పించాలని, నిరంతర గస్తీ నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఎన్నికల్లో అక్రమాలు, ఓటర్ల ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

మేయర్ పీఠాల్లో కాపు నాయకులకు అవకాశం

ముక్కా శ్రావణి, వంగవీటి రాధా విజయంపై కాపు సంఘాల హర్షం -కాపులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చంద్రబాబు -సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎంపీ భరత్‌కు గాదె బాలాజీ కృతజ్ఞతలు

విశాఖపట్నం, నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ నగరాల మేయర్ స్థానాల్లో కాపు సామాజికవర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించడంపై రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. ముక్కా శ్రావణి, వంగవీటి రాధా విజయాలను పురస్కరించుకుని బుధవారం మేఘాలయ హోటల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2024 ఎన్నికలకు ముందు కాపులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని బాలాజీ కొనియాడారు. రెండు ప్రధాన నగరాల మేయర్ స్థానాల్లో కాపు నాయకులకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ మేయర్‌గా ముక్కా శ్రావణి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎంపీ భరత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖ, విజయవాడ మేయర్ స్థానాల్లో కాపు నాయకుల విజయం సామాజిక ఐక్యతకు, రాజకీయ ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం కూడా కాపుల రాజకీయ ప్రాతినిధ్యం పెరగడానికి దోహదపడిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి. రాజేశ్వరరావు, కెవివిఎస్ భాస్కర్, జి. మురళి, శివ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో ఘనంగా ప్రారంభమైన

అనంతుని పవిత్రోత్సవాలు

పద్మనాభం, నవంబర్ 4,ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి పవిత్రోత్సవాలు బుధవారం రాత్రి అనంతుని కొండ దిగువన వేంచేసి యున్న కుంతీమాధవస్వామి ఆలయం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాంజనేయస్వామి అర్చక బృందం వకులాదేవిని ఆలయం నుండి పల్లకిలో సంతబయలు వద్దకు తీసుకెళ్లి అక్కడ అమ్మవారికి విశేష పూజలు చేసారు.ఈ నెల ఏడువ తేదీ వరకు స్వామివారి పవిత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ ఈఒ బి ప్రసాదు చెప్పారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పద్దు, ఎర్రినాయుడు, పైడిరాజు, పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOMMANA VENKATA RAMANAIAH S/O KOMMANA SUBRAHMANYAM, previously called RAMANAIAH R/O 6-1/47, FNO.TF-H, ANAND PRASTHA APTS., CHANDRAMPALEM, MADHURA WADA, VISAKHAPATNAM, now changed my name from RAMANAIAH to KOMMANA VENKATA RAMANAIAH. Henceforth I will be called as KOMMANA VENKATA RAMANAIAH for all purposes. (Ro.No.31997)

★ I, INTIVENUKA KRISHNAVENI W/O INTIVENUKA BALARAJU, previously called DEVADA KRISHNAVENI R/O 2-13, BAIREDLAPUTTUGA, KAVITI, SRIKAKULAM, now changed my name from DEVADA KRISHNAVENI to INTIVENUKA KRISHNAVENI. Henceforth I will be called as INTIVENUKA KRISHNAVENI for all purposes. (Ro.No.32046)

గమనిక

ఫ్లాస్ట్రైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినవిధంగా క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిమ్‌లతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp10:vsp10.qxd 04-11-2026 22:32 Page 1

పోలింగ్‌కు సర్వం సిద్ధం...54 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు పూర్తి

గొలుగొండ, నవంబర్ 4, ప్రభాతవార్త:

ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. 54 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారి సిహెచ్ గణేష్ తెలిపారు. మండలంలో ఓటర్ల సంఖ్య 41,612 కాగా వీరి లో మహిళలు 21359, పురుషులు 20263 తమ ఓటు హక్కును ఎంచుకోనన్నారు. 324 మంది సిబ్బందితో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామన్నా రు. 54 పోలింగ్ కేంద్రాల్లో 36 సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. జోనల్ స్థాయిలో ముగ్గురు, ఐదుగురు రూట్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పిఓ, ఏపిఓ ఓపిఓలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు ఎన్నికల సిబ్బంది నియామకాలను పర్యవేక్షించి ఐదు రూట్లో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. జడ్పిటిసి బరిలో టిడిపి, వైసీపీ, సిపిఎం నుంచి ముగ్గురు పోటీలో ఉన్నారు.15 ఎంపీటీసీ లకు టిడిపి 15 వైఎస్ఆర్ కాంగ్రెస్ 15 సీపీఎం నుంచి 1 మొత్తం 31 మంది పోటీలో ఉన్నారు.

ఒకపక్క బోరును వర్షం.. మరోపక్క ఎన్నికల సామగ్రి పంపిణీ

తడిసి సిబ్బంది.. ఆ వర్షంలో కేంద్రాలకు బయలుదేరిన ఎన్నికల సిబ్బంది.!

(నక్కపల్లి/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త) :

మండలంలోని 23 ఎంపీటీసీ స్థానాలకు గాని 53 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా వారితోపాటు ఒక జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి గురువారం ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.! ముందస్తు చర్యలో భాగంగా తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాటు చేసినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో సిబ్బంది కొంత ఇబ్బంది పడ్డారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సిబ్బందికి అనుకూలంగా ఆర్వో వర్ధన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఏ ఆర్ ఓ చిన్ని కృష్ణ, ఎంపీడీవో కే. చలపతిరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, ఏపిఎం శ్రీనివాసరావు ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేసినప్పటికీ గురువారం ఉదయం నుంచి బోరున వర్షం కురవడంతో సామాగ్రి పంపిణీ చేసే ప్రాంతమంతా తడిసి ముద్దయింది. ఒకపక్క వర్షం ఉన్నప్పటికీ సిబ్బందికి ఎటువంటి అవసరకార్యాలు జరగకుండా భోజనాలు ఏర్పాటు విషయంలో చర్యలు చేపట్టారు. వాతావరణం అనుకూలించకపోవడంతో కొంత ఇబ్బంది పడినప్పటికీ అధికారులకు ఒక ముందడుగు వేసి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.సిబ్బందితోపాటు అధికారులు సైతం తడిసి పోయారు. ఇచ్చిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అన్నీ ఉన్నాయా లేదా అనేది పరిశీలించుకోవడానికి కూడా స్థలం లేని పరిస్థితి బ్యాలెట్ పేపర్లు ఎక్కడ తడిసిపోతాయని భయాందోళనకు గురయ్యారు. ఏది ఏమైనప్పటికీ సిబ్బంది వర్షం లేనిచోటకు వెళ్లి వాటిని సరిచేసుకొని కేంద్రాలకు వారి ఏర్పాటు చేసిన ఆరు రూట్లు లో పది బస్సుల్లో సామాగ్రితో బయలుదేరారు. సీఐ జూరెడ్డి మురళి, ఎస్సై సన్నీ బాబు ల ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. మండలంలోని 74 పోలీస్ కేంద్రాల్లో 66వేల 209 మంది ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల గురువారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని, ఐదు గంటల తర్వాత క్యూలో ఉన్న వారికి ఓటు వేసుకునేందుకు చివరిగా ఉన్న వ్యక్తికి స్లిప్ ఇచ్చి అనుమతించడం జరుగుతుందని ఆర్వో గోవర్ధన్ తెలిపారు. నక్కపల్లి మండలానికి సంబంధించి 74 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని అధికారులు తీసుకువెళ్లారు. పీవో, ఏపీవోలు, ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి సుమారు 490 మందిని 12 బస్సులు, 3 వ్యాన్లలో ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. నక్కపల్లి మండలం ఆర్వో వర్ధన్, తహసీల్దార్ చిన్నికృష్ణ, ఎంపీడీవో కె,చలపతిరావు, ఏవో డీ సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఏపీఎం శ్రీనివాసరావు ఎన్నికల సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఎంఎంటీసీ, జడ్పిటిసి ఎన్నికల విషయంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ జూ రెడ్డి మురళి పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని తాసిల్దార్ చిన్ని కృష్ణ తెలిపారు. ఇప్పటికే ప్రశాంతంగా ఎన్నిక జరిగేటట్లు బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ మురళి ,ఎస్ఐ సన్నిబాబులు తెలిపారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాంబిల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:



రాంబిల్లి మండల పరిధిలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు రాంబిల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థుల తరఫున ఓటర్ స్లిప్పులు, పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయాలనుకునే వారు ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) నుంచి అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందిన అనంతరం పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల అవతల మాత్రమే రెండు కుర్చీలతో కూడిన తాత్కాలిక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. అయితే సంబంధిత అధికారి అనుమతి లేకుండా ఎలాంటి టెంట్లు, కుర్చీలు లేదా ఇతర తాత్కాలిక ఏర్పాట్లు చేయడానికి అనుమతి లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటిని వెంటనే తొలగించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అమలులో ఉన్న నిషేధాజ్ఞలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులుగా గుమిగూడడం, ఓటర్లను ప్రభావితం చేయడం, ఓటు వేయడానికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేయడం, ఓటు వేయకుండా అడ్డుకోవడం, ఇతర ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినా, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను ఇప్పటికే గుర్తించి ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తగినంత పోలీసు సిబ్బందినిఅందుబాటులో ఉంచుతున్నామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలు, వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలిప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు, బెదిరింపులకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ సీహెచ్. నర్సింగరావు విజ్ఞప్తి చేశారు.

తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- వారం రోజుల్లో వచ్చిన రెండు తుఫాన్లను సమర్థంగా ఎదుర్కొన్న యంత్రాంగం
- మురసు తుఫాన్ ప్రభావిత 7 జిల్లాల్లోని 465 గ్రామాల్లో సహాయక చర్యలు
- కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన హోంమంత్రి అనిత

నక్కపల్లి, నవంబర్ 4 :

తుఫాన్ల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వారం రోజుల్లో రెండు తుఫాన్లు రాష్ట్రాన్ని ప్రభావితం చేసినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టిందని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్వరితగతిన సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. మురసు తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం హోంమంత్రి అనిత టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మురసు తుఫాన్ ముప్పును ఎదుర్కొన్న ఏడు జిల్లాల్లోని 465 గ్రామాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఎదురైనా అధికారులు తక్షణమే స్పందించాలని, కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటల పాటు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని సూచించారు. ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్న ప్రాంతాల్లో, నీటితో నిండిన రహదారులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రహదారులను దాటేందుకు ఎవరూ ప్రయత్నించరాదని హోంమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి చొరవతో తుఫాన్ నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలను వెంటనే రాష్ట్రానికి పంపించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అనిత ధన్యవాదాలు తెలిపారు.బాధితులకు భరోసా కల్పిస్తూ సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగించాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

జిల్లాలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్

అనకాపల్లి ,నవంబర్ 4, (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లాలో 24 జడ్పిటిసి స్థానాలకు, 425 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 24 జడ్పిటిసి స్థానాలకు మొత్తం 427ఎంపీటీసీ సెగ్మెంట్స్ ఉండగా, వాటిలో 2 ఏకగ్రీయమయ్యాయని, మిగిలిన 425 స్థానాలకు, నవంబర్ 5వ తేదీన ఉదయం 7-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు.24 జడ్పిటిసి స్థానాలకు మొత్తం 80 మంది అభ్యర్థుల పోటీలో ఉండగా, 425 ఎంపీటీసీ స్థానాలకు 979 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.అనకాపల్లి జిల్లా పరిషత్ పరిధిలో 24 మండలాలు పరిధిలో కోటి 23 లక్షల 5090మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో ఆరు లక్షల 2285 మంది పురుషులు, ఆరు లక్షల 32వేల 788 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కోసం మొత్తం 10,345 మంది సిబ్బందిని నియమించామని, పోలింగ్ కేంద్రాల్లో ఒక పీవో , ఏపీవో ఓపీవోలు ఉంటారని చెప్పారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 8-00 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 24 మండలాల్లోని 1,530 పోలింగ్ కేంద్రాల కోసం 2,255 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేశామన్నారు. బ్యాలెట్ పేపర్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని స్పష్టం చేశారు.

మండలంలో నేడు ఎంపీటీసీ, జడ్‌పీటీసీ పోలింగ్

20,422 మంది ఓటర్లు - 30 కేంద్రాల్లో బందోబస్తు సిద్ధం

ఎలమంచిలి, నవంబర్ 4,ప్రభాతవార్త :

మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.పట్టణంలోని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తో పాటు ప్రత్యేకంగా స్ట్రాంగ్ రూమ్ ను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుంచే పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులతో పాటు ఇతర ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణీ చేశారు. ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్సులను తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.

ఎన్నికల వివరాలు 1 జడ్పిటిసి స్థానానికి - 3 గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

7 ఎంపిటిసి స్థానాలకు - 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.మండలంలోని 17 పంచాయతీలలో మొత్తం 20,422 మంది ఓటర్లు, వీరిలో పురుషులు 9,819 మంది, మహిళలు 10,603 మంది ఉన్నారు.ఓటర్ల సౌకర్యార్థం మొత్తం 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.గురువారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కానుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం పి.ఓలు, ఏ.పి.ఓలు, ఇతర సిబ్బందితో కలిపి మొత్తం 210 మంది, 75 మంది పోలీస్ సిబ్బందితో రెండు జోన్లు, నాలుగు రూట్లుగా విభజించి ఎన్నికలు నిర్వహించనున్నారు.

జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు నేడే ఎన్నికలు

అనకాపల్లి, నవంబరు 4, (ప్రభాతవార్త) :

అనకాపల్లి కేంద్రంగా తొలిసారిగా గురువారం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనకాపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వు కాగా జిల్లా పరిషత్ పరిధిలోని 24 జెడ్పిటిసి స్థానాలకు ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పలు స్థానాల్లో పోటీ పడుతున్నారు . 24 జడ్పిటిసి స్థానాలకు ప్రధాన ప్రతిపక్షం వైసిపి పోటీ చేస్తుండగా కూటమి పార్టీల అభ్యర్థులు వారితో ముఖాముఖి పోటికి తలపడుతున్నారు. 17 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ, ఐదు స్థానాల్లో జనసేన, మరో రెండు స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు, సిపిఐ తదితరు పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పలు స్థానాల్లో పోటీకి దిగారు. 24 జడ్పిటిసి స్థానాలకు మొత్తం 80 మంది పోటీలో ఉన్నారు. అనకాపల్లి మండలం నుండి టిడిపి నుండి పల్లెల నాగేశ్వరరావు, వైసీపీ నుండి పల్లెల వెంకట సీతమ్మ దొర ప్రధాన పార్టీలు పోటీ పడగా అచ్చుతాపురం నుండి పీల హైమావతి (టిడిపి), నర మాల సుహాసిని (వైసిపి), బుచ్చయ్య పేట నుండి పోతల భవాని (జనసేన పార్టీ), జోగా వరలక్ష్మి (వైసిపి) ముఖాముఖిగా పోటీ పడుతున్నారు. చీడికాడ నుండి కురచా రమేష్,(తెలుగుదేశం) బలిజి నాయుడు (వైసిపి) ముఖాముఖిగా పోటీ పడుతున్నారు. చోడవరం నుండి కనిశెట్టి సన్యాసిరావు (తెలుగుదేశం) దొడ్డి వెంకటరావు (వైసిపి) తో పాటు బీఎస్పీ అభ్యర్థి ఎర్రమల్లి నర్సింగరావు ఇక్కడ పోటీలో ఉన్నారు. దేవరాపల్లి నుండి కిలపర్తి రాజేశ్వరి (తెలుగుదేశం) దిండి వెంకటవాణి (వైసిపి) మరో స్వతంత్ర అభ్యర్థి ఇక్కడ పోటీలో ఉన్నారు.గొలుగొండ నుంచి గోరా చంద్రశేఖర్ (తెలుగుదేశం) మాదల ప్రవీణ్ కుమార్ (వైసిపి) సగ్గి పురుషోత్తం (సిపిఐ) పోటీలో ఉన్నారు. కే. కోటపాడు నుండి రొంగలి మహేశ్వర రావు (తెలుగుదేశం) రెడ్డి జగన్మోహన్(వైసిపి) కసిరెడ్డి గౌరి నాయుడు (కాంగ్రెస్) పోటీకి దిగారు. ఇదే స్థానంలో మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కసింకోట నుండి బిజెపి అభ్యర్థి పొన్నగంటి నాగమణి, వైసీపీ నుండి బొడ్డేడ లక్ష్మి తో పాటు కాంగ్రెస్ నుండి మడిపి ఆదిలక్ష్మి పోటీ చేస్తున్నారు. కోట వరట్ల నుండి పురం నాగవేణి (తెలుగుదేశం) పెన్నాడ చిన్నారి (వైసిపి) అభ్యర్థి పోటీ చేస్తున్నారు. వి. మాడుగుల నుండి పుప్పాల లక్ష్మీనారాయణ (తెలుగుదేశం), పాలపురెడ్డి వెంకట రాజారాంతో పాటు మరో నలుగురు పోటీలో ఉన్నారు. మాకవరపాలెం నుండి అల్లు రామనాయుడు (తెలుగుదేశం), వృత్తుల రాజారాం, మునగపాక నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పెంటకోట స్వాతి , వైసీపీ అభ్యర్థిగా ఆడారి కమల ప్రియ, కాంగ్రెస్ పార్టీ నుండి సరగడం శీతలక్ష్మి పోటీ చేస్తున్నారు. నక్కపల్లి నుంచి జి రమేష్ (తెలుగుదేశం) కాకర వెంకట్రావు వైసీపీ, మరో సిపిఎం అభ్యర్థి ఇక్కడ పోటీ చేస్తున్నారు. నర్సీపట్నం నుండి నూకల రమణమ్మ తెలుగుదేశం, బోలం వెంకటేష్ వైసీపీ పోటీ చేస్తున్నారు. నాతవరం నుంచి లెక్కల సన్యాసినాయుడు (తెలుగుదేశం) అంకిరెడ్డి సౌమ్య వైసిపి మరో అభ్యర్థి పోటీ చేస్తున్నారు. పరవాడ నుండి మోటూరు నాగమణి జనసేన, బంధం దేవి లక్ష్మి వైసిపి నుంచి పోటీ చేస్తున్నారు. పాయకరావుపేట నుండి బిజెపి అభ్యర్థి శ్రీరంగ బ్రహ్మమేశ్వరి, వైసిపి నుండి చిక్కాల పద్మ రాజేశ్వరి పోటీ చేస్తున్నారు. రాంబిల్లి నుండి జనసేన అభ్యర్థిగా సేనాపతి రత్నం పోటీ చేస్తున్నారు. రావికమతము నుండి కోట నేలవేణి (తెలుగుదేశం) పైల సన్యాసమ్మ (వైసిపి) పోటీ చేస్తున్నారు .రోలుగుంట నుండి సుర్ల సత్యం నాయుడు,(తెలుగుదేశం) ఎర్రంశెట్టి శ్రీనివాసరావు (వైసిపి) పోటీ చేస్తున్నారు. ఎస్ రాయవరం నుండి అలము కంటి రమణమ్మ (తెలుగుదేశం) పినపాల పద్మావతి (వైసిపి) పోటీ చేస్తున్నారు. సబ్బవరం నుండి జనసేన అభ్యర్థిగా మామిడి అరుణ, వైసీపీ అభ్యర్థిగా కర్రి లక్ష్మి పోటీ చేస్తున్నారు, ఎలమంచిలి నుండి జనసేన అభ్యర్థిగా రావి చలపతి, వైసిపి నుండి రాజాన శ్రీనివాసరావు , కాంగ్రెస్ అభ్యర్థిగా మెరుగు దాన తల్లి పోటీ చేస్తున్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల దుబ్బుల సంబరం

ఎస్ .రాయవరం, నవంబర్ 4, ప్రభాత వార్త:

ఎస్.రాయవరంలో బుధవారం గౌరీ పరమేశ్వర దుబ్బుల సంబరం ఘనంగా నిర్వహించారు. ప్రతి యాడాది కార్తీక మాసం ప్రారంభం ముందు గౌరీ పరమేశ్వరుల దుబ్బుల పండగ నిర్వహించి గౌరీ పరమేశ్వర విగ్రహాలను ఊరేగించి,ప్రధాన ఆలయంలో విగ్రహాలను మూడు నెలలు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అన్న సమారాధనలు నిర్వహిస్తారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఎన్నికల సామగ్రితో 72 కేంద్రాలకు బయలుదేరిన 600 మంది సిబ్బంది

ఎస్. రాయపరం, నవంబర్ 4, ప్రభాతవార్త:

మండలంలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, 72 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారిణి మనోరమ తెలిపారు. మండలంలో ఓటర్ల సంఖ్య 74101 కాగా తమ ఓటు హక్కును ఎంచుకోనన్నారు. 600 మంది సిబ్బందితో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 72 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశా మన్నారు. జోనల్ స్థాయిలో 5,9 రూట్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పిఓ, ఏపిఓ ఓపిఓలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో మీనా కుమారి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ ఎన్నికల సిబ్బంది పర్యవేక్షించి 9 రూట్లో పోలింగ్ కేంద్రాలకు తరలించ డం జరిగిందన్నారు. జడ్పిటిసి బరిలో టిడిపి, వైయస్సార్ పార్టీ ఇద్దరు పోటీలో ఉన్నారు. 21 ఎంపీటీసీలకు ఒక ఎంపీటీసీ ఏకగ్రీవం కావడంతో 20, ఎంపీటీసీ సెగ్మెంట్లకు 42మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

రాంబిల్లి మండలంలో ఎన్నికలకు సర్వం సిద్ధం

రాంబిల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:

మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలోని 14 ఎంపీటీసీ స్థానాలకు 39 మంది అభ్యర్థులు, ఒక్క జడ్పీటీసీ స్థానానికి మూడు పార్టీల నుండి ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మొత్తం 51 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఒక్కో పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ బాక్సుల చొప్పున 102 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి పంపమన్నారు.ఈ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 670 మంది విధులు నిర్వహించనున్నారు. మండలంలో మొత్తం 42,356 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 20,583 మంది పురుష ఓటర్లు, 21,773 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1,190 మంది అధికంగా ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండలంలో 12 గ్రామాలను అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా, మరో 14 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి జీవీ లక్ష్మి తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులన్నింటినీ భద్రత మధ్య ఎలమంచిలి ఇండోర్ స్టేడియానికి తరలించి భద్రపరుస్తామన్నారు. అవసరమైన పరిస్థితులు ఏర్పడితే ఈ నెల 6వ తేదీ శుక్రవారం రీపోలింగ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 7వ తేదీ శనివారం ఎలమంచిలి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఓటర్లకు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి జీవీ లక్ష్మి సూచించారు.

బైక్ ప్రమాదంలో యువకుడి కాలిలోకి దిగిన గేర్ రాడ్.!

(నక్కపల్లి, ప్రభాతవార్త) :

నక్కపల్లి మండలంలోని జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఓ యువకుడి కాలిలోకి గేర్ రాడ్ దిగిన సంఘటన.! మండలంలోని ఉపమాక శివారు మనలవానిపాలెం గ్రామానికి చెందిన మనబాల శివాజీ, గంగరాజు కుమారుడు, నక్కపల్లి నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఉపమాక ఆర్చి దాటకముందే మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గేర్ రాడ్ అతడి కాలిలోకి దిగడంతో గాయపడ్డాడు. బాధితుడిని నక్కపల్లి ఆసుపత్రికి తరలించగా, ఎముకల వైద్య నిపుణుడు రవి కిరణ్ శస్త్రచికిత్స చేసి కాలిలో దిగిన గేర్ రాడ్‌ను తొలగించారు.

స

vsp11:vsp11.qxd 04-11-2026 23:07 Page 1

ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన సిబ్బంది

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

జిల్లాలో గురువారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధులు నిర్వహించేందుకు నియమితులైన పోలింగ్ సిబ్బంది బుధవారం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.పాడేరు డిగ్రీ కాలేజీ కేంద్రంలో నిర్వహించిన బ్యాలెట్ పత్రాలు,ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎన్నికల సామగ్రిని స్వీకరించిన పోలింగ్ సిబ్బంది, అవసరమైన ఎన్నికల సామగ్రితోపోలింగ్ సిబ్బందికి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ప్రయాణమయ్యారు.ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. అయితే తుఫాన్ ప్రభావం కారణంగా డిగ్రీ కాలేజీ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఎన్నికల సామాగ్రి తీసుకు వెళ్లేందుకు వచ్చిన సిబ్బంది వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు.ప్రాంగణం అంతా బురద మయంగా మారింది.ఎన్నికల సిబ్బంది కోసం వేసిన టెంట్లు భారీ వర్షానికి కారిపోవడంతో సిబ్బంది తడుస్తూనే టెంట్లల్లో ఉండవలసిన పరిస్థితి నెలకొంది.పోలింగ్ ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండల ఎన్నికల అధికారి భానుమూర్తి రాజు,స్థానిక ఎంపీడీఓ తేజ రతన్,డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు.

ఎన్నికల ఫిర్యాదులు, సమాచారం కోసం సంప్రదించే నెంబర్లు

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గురువారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలు ,ఇతర సమాచార నిమిత్తం ప్రజల సౌకర్యార్థం ముఖ్యమైన సంప్రదింపులకు ఫోన్‌నంబర్లను అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎన్నికల యంత్రాంగం పేర్కొంది.

జిల్లా ఎన్నికల పరిశీలకులు

రోణంకి కూర్మనాథ్ ఫోన్ నంబర్: 7989108836, జిల్లా ఎన్నికల పరిశీలకుల అపాయింట్‌మెంట్ కోసం షేక్ హుస్సేన్ ఫోన్ నంబర్: 9848743789, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ హోన్స్‌ఫోన్ నంబర్: 9440810124,జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టరేట్, పాడేరు ఫోన్ నంబర్: 9560334841ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు, సందేహాలు లేదా ఇతర ఎన్నికల సమాచార నిమిత్తం ప్రజలు పై సంప్రదింపు నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా, ప్రజల సౌకర్యార్థం మండల స్థాయి ఎన్నికల హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచారు. సంబంధిత మండలాల ప్రజలు ఆయా హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో

నేడు పాఠశాలలకు సెలవు

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 5వ తేదీ గురువారం జిల్లాలో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.

ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బ్యాలెట్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను, పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలిం చారు. ఎన్నికల సామగ్రి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించి, పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రశాంతంగా ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు

16 ఎంపీటీసీ సెగ్మెంట్లకు 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ఓటు హక్కు వినియోగించుకోనున్న 47 వేల 725 మంది ఓటర్లు

అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త :

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నేడు జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో అరకులోయ మండలంలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు నియమితులైన పోలింగ్ సిబ్బంది బుధవారం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో తరలి వెళ్లారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలింగ్ సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లారు. ఉదయం నుంచి ప్రారం భమైన ప్రక్రియ సాయం త్రం వరకు కొనసాగింది. అరకులోయ మండలంలో 16 ఎంపీటీసీ సిగ్మెంట్ లకు గాను 47 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 47 వేల 725 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 22 వేల 125 మంది ఉండగా, పురుష ఓటర్లు 20 వేల 59 మంది ఉన్నారు. అలాగే ఇతరులు ఒకరు ఉన్నట్లు ఆర్ఓ శ్రీధర్ విలేకరులకు తెలియజేశారు. ఎన్నిక ల సామాగ్రి తరలింపు కార్యక్రమంలో వర్షం కొంతవరకు ఆటంకం కలిగించినప్పటికీ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా సజావుగా నిర్వహించే దుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆయన చెప్పారు. ఎన్నికలు జరిగే అన్ని కేంద్రాల రోడ్లను సర్వే చేయడం జరిగిందని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. కాగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు అన్నిచోట్ల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పరిషత్ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎన్నికల సామాగ్రితో ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన ఎన్నికల సిబ్బంది

14 సెగ్మెంట్లు,45 పోలింగ్ కేంద్రాలు.. 7 బస్సులు,7 జీపుల్లో 270 మంది పోలింగ్ సిబ్బంది తరలింపు

ముంచంగిపుట్టు ,నవంబర్ 4, (ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గురువారం జరగనున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయావరణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే ధర్మారావు, తాసిల్దార్ వంజంగి త్రినాధ నాయుడు, స్థానిక ఎస్సై పి నాని ఆధ్వర్యంలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చిన సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. మండలంలో 14 సెగ్మెంట్లలో జరగనున్న ఎన్నికలకు 45 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈ పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు 7 ఆర్టీసీ బస్సులు, 7 జీపులను ఏర్పాటు చేయడంతో వాహనాలు బుధవారం ఉదయాన్నే మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఉదయం 6 గంటల నుండి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిం చారు. ఎన్నికల విధులకు వచ్చిన సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు ఇతర ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడమే కాకుండా. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అందుకు అవసరమైన విధివిధానాలను ఎన్నికల సిబ్బందికి వివరించారు. అనంతరం ఎన్నికల సిబ్బంది వారి వారికి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, శ్రీనివాసరావు ఎంపీడీవో కే ధర్మారావు తాసిల్దార్ వంజంగి త్రినాధ నాయుడు స్థానిక ఎస్సై పి నాని మాట్లాడుతూ మండలంలో గల 23 పంచాయతీల్లో 365 గ్రామాలు ఉన్నాయని సుమారుగా 42,000 మంది జనాభా ఉన్నారని వీరిలో 38వేల 8 వందల 95 మంది వందల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోను ఉన్నారని వీరిలో స్త్రీ ఓటర్లు 19903 కాగా పురుష ఓటర్లు 18990 మంది ఉన్నారని వారు పేర్కొన్నారు. గురువారం జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కు సంబంధించి 45 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు 270 మంది ఎన్నికల సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 7 ఆర్టీసీ బస్సులు, 7 జీపులను ఎన్నికల విధులకు వినియోగించినట్లు జరిగిందని ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలను ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణను ఎన్నికలను నిబంధనలు ప్రకారం చిత్రీకరించడం జరుగుతుందని అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు, మారుమూల గ్రామాలు సమస్య ఆత్మక గ్రామాల్లో ఎన్నికలు సజవుగా నిర్వహించేందుకు ముందు జాగ్రత్త చర్యగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎన్నికలు సదువుగా పూర్తయి బ్యాలెట్ బాక్సులు భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకు గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ముంచంగిపుట్టు , నవంబర్ 4, (ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గురువారం జరగనున్న జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ ను పాడేరు డిఎస్పి రాజ సింహారెడ్డి సీఐ సంజీవరావు లు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని వారు నిశితంగా పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా పోలింగ్ జరిగే పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో చోటుచేసుకోకుండా అందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను చేయడమే కాకుండా పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక పోలీసు బలగాలను పంపి గట్టి నిగాను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలనలో భాగంగా కూలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు స్ట్రాంగ్ రూమ్ రక్షణ మరియు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గురువారం జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియో గించుకోవాలని వారు సూచించారు.

ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ముంచంగిపుట్టు మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు రోణంకి కూర్మనాథ్

ముంచంగిపుట్టు, నవంబర్ 4, (ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రోణంకి. కూర్మనాథ్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో బుధవారం జిల్లాలోని పెదబయలు,ముంచంగిపుట్టు మండలాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఎన్నికలనిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బందికి విధుల కేటాయింపు, ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలింపు, తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, పోలింగ్ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, ఎన్నికల సామగ్రి వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన ఎన్నికల సామగ్రిని సరిచూసుకుని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పోలింగ్ నిర్వహణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలనుతప్పనిసరిగా పాటించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలుకల్పించాలని తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. లైజనింగ్ అధికారి పట్టాసి చలపతిరావు, పెదబయలు మండల ఆర్వో అయ్యింతి, ఎంపీడీవో శ్యాసుందర్, ముంచంగిపుట్టు మండల ఆర్వో శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీ త్రినాథరావు, ఎంపీడీవో ధర్మారావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ సామాగ్రి పంపిణీని పరిశీలించిన ఎస్పీ అమిత్ బర్దర్

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండలంలో బ్యాలెట్ పత్రాలు,ఎన్నికల సామాగ్రి సిబ్బందికి పంపిణీ కార్యక్రమం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి సిబ్బందికి పంపిణీ కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పంపిణీ కేంద్రం వద్దకు వచ్చి పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు బ్యాలెట్ పత్రాలు పంపిణీ కార్యక్రమం ఏవిదంగా జరుగుతుందో ఎస్ఐ పాపి నాయుడును ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల అధికారులతో పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏ విధంగా జరుగుతుందో ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సామగ్రి పంపిణీ

పాడేరు,నవంబర్ 4, ప్రభాతవార్త:

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ వేదికగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను పాడేరు సబ్ కలెక్టర్ కె.సాహిత్ కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, పీడీ డిఆర్డిఏ జయకృష్ణ, జడ్పీ సిఇఓ, డిఎల్పిఓలతో కలసి సమీక్షించారు.బుధవారం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది హాజరు వివరాలను కంట్రోల్ రూమ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, కేటాయించిన రూట్ల ప్రకారం పోలింగ్ కేంద్రాలకు బయలుదేరే వాహనాల పురోగతి, రవాణా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి, పోలింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సంబందించిన పోలింగ్ వివరాలు ప్రతి గంటఒకసారి పిఓలు డిజిటల్ అసిస్టెంట్‌తో పిఏంఎస్ ద్వారా అప్లోడ్ చేయాలని చూచించారు. ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఇంచార్జి జయకృష్ణ, జిల్లా పరిషత్ సిఇఓ పి. వాసుదేవరావు, డిఎల్పిఓ పిఎస్ కుమార్, డిఎల్డిఓ ఏ.జయప్రకాష్ , సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా నూతన బాధ్యతలు

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన ఎం. వెంకటేశ్వరరావు బుధవారం పాడేరులో బాధ్య తలు స్వీకరించారు. అనంతరం ఆయన అల్లూరి సీతారామరాజు కలెక్టర్ టి. నిషాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయానికి చెందిన సిబ్బంది నూతన డిఆర్ఓ ఎం.వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలియజేశారు. వారిలో ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ పోలరాజు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ కుమారస్వామి, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలస్వామి ఉన్నారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలస్వామి గతంలో రాజోలు తహసీల్దార్‌గా, మార్కాపురం--వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని ఎస్ డి సి గా, కంభం యూనిట్‌లో విధులు నిర్వహించారు.